పీవీకి ఘన నివాళి



పీవీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంథని, డిసెంబర్ 23: భారత దేశ మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు 20వ వర్ధంతిని సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు మంథనిలోని పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, మాచిడి రాజుగౌడ్, దేవళ్ల విజయ్‌కుమార్, ఎక్కటి ఆనంతరెడ్డి, ఆరెపల్లి కుమార్, మంథని లక్ష్మణ్, కనవేన శ్రీనివాస్, పోగుల సదానందం, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థ భవనంలో ఆయుర్వేద వైద్యశాల

- భయం భయంగా విధుల నిర్వహణ

ఓదెల, డిసెంబర్ 23: ఓదెల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల పూర్తిగా శిథిలావస్థకు చేరింది. పైకప్పు సిమెంట్ పెచ్చులూడి కింద పడుతున్నాయి. దీంతో పైకప్పు ఇనుప రాడ్స్ తేలి బిల్డింగ్ భయం గొల్పుతున్నది. అప్పుడప్పుడు సిమెంట్ ఊడి పేషెంట్లు, సిబ్బందిపై పడుతున్నట్లు, ఈ భవనం ఎప్పుడు కుప్పలూతుందోనని భయపడుతున్నామని స్థానికులు పేర్కొన్నారు. చాలా కాలం క్రితం నిర్మించింది కావడంతో భవనం పూర్తిగా శిథిలమైంది. దీనికి తోడు ఈ దవాఖాన నిర్వహణను కూడా ప్రభుత్వం గాలికి వదిలినట్లు ప్రజలు తెలిపారు. ఇక్కడ డాక్టర్ పోస్ట్ ఖాళీగా ఉండగా, ఒక ఫార్మాసిస్ట్, పార్ట్‌టైం స్వీపర్ మాత్రమే ఉన్నారు. సంవత్సర కాలంగా ఈ దవాఖానకు మందుల సరఫరా కూడా జరగడం లేదు. దీంతో వివిధ గ్రామాల నుంచి ఆయుర్వేద మందుల కోసం దవాఖానకు వస్తున్న ప్రజలు ఖాళీ చేతులతోనే వెనుదిరిగి పోతున్నట్లు తెలిపారు. ప్రజల వైద్యానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఆయుర్వేద వైద్య సేవలు అందేలా ఇక్కడ దవాఖానకు కొత్త భవనం నిర్మించడంతోపాటు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి మందులను అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



శిథిలావస్థలో ఉన్న ఓదెలలోని ఆయుర్వేద వైద్యశాల

పైకప్పు ఇనుప రాడ్స్ తేలి ఊడి పడిన సిమెంట్ పెచ్చులు

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, Sri/Smt/Kumari Bolli Nagarani, D/o Anjaiah, Age: 24, Occ: Business, H.No. 3-2, Kandunuripalli, Kodurupaka, Sulthanabad, Peddapalli, All that the piece and parcel of Agriculture land admeasuring 0.0200 Ac Gts, Sy.No. 92/G/3/1/1/1/1, in Chinnakalvala (V), Sulthanabad (M), Peddapalli (D), having TD-Cum-Pass Book Number: T20140110062, within the limits of local body bounded by: లో కల ఈ హద్దులు.

NORTH: Bandi Rajaiah
SOUTH: Road
EAST: Atla Rajaiah
WEST: Ega Manohar

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వాసిరాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, Sri/Smt/Kumari Pallerla Srinivas, S/o Laxminarayana, Age: 26, Occ: Business, H.No. 2-35/A, Chinnakalvala, Sulthanabad, Peddapalli, All that the piece and parcel of Agriculture land admeasuring 0.0175 Ac Gts, Sy.No. 78B/1, Chinnakalvala (V), Sulthanabad (M), Peddapalli (D), having TD-Cum-Pass Book Number: T20140110099, within the limits of local body bounded by: లో కల ఈ హద్దులు.

NORTH: Agri Land of Rapelli Vikram Prasad
SOUTH: Agri Land of Pallerla Sanjay Kumar
EAST: Cart Way
WEST: Agri Land of Mittapalli Sathish Kumar

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వాసిరాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్ పోర్టు పోయినది

అల్లూరి సాయికేశవరెడ్డి S/o.అల్లూరి శ్రీనివాసరెడ్డి మం॥ మల్యాల గారికి సంబంధించిన P9300564 నంబర్ గల పాస్‌పోర్టు జగిత్యాల జిల్లా మల్యాలలో అంగడి బజారు దారిలో వెకుండగా బైక్ పై నుండి పడిపోయినది ఇది దొరికిన వారు మాకు తెలియజేయగలరని మనవి. దొరికిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును. అల్లూరి సాయి కేశవరెడ్డి. 14-2-90/A కొత్తపేట్ ఏరియా మల్యాల జగిత్యాల.
సెల్: 8639219836

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణిలో దివ్యాంగుడి నుంచి దరఖాస్తు తీసుకుంటున్న అదనపు కలెక్టర్ వేణు

పెద్దపల్లి, డిసెంబర్ 23: ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణిలో ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

వేడుకల్లో కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

నిరసన తెలుపుతున్న కాంట్రాక్ట్ కార్మికులు

రామగిరి, డిసెంబర్ 23 : సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో కాంట్రాక్ట్ కార్మికులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 సీహెచ్‌పీ, బేస్క్ షాప్ సెక్షన్లలో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నల్లజెండాలతో సింగరేణికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులపై వివక్షను ప్రదర్శిస్తున్నదని యూనియన్ కార్యదర్శి చిప్పకుర్తి అరవింద్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి ఏడాదైనా ఆ ఊసెత్తడం లేదని వాపోయారు. కార్యక్రమంలో సీహెచ్ రమేశ్, సంపత్, సీహెచ్ శ్రీనివాస్, ప్రసాద్, లక్ష్మణ్, శ్రీధర్, శ్రావణ్, మారుతి, బాలకృష్ణ, నవీన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

సీహెచ్‌పీలో ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

యైటింక్లయిన్‌కాలనీ డిసెంబర్ 23 : సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు చట్టప్రకారం కనీస వేతనాలు అమలుచేసి చెల్లించాలని సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఉల్లి మొగిలి కోరారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని తలపెట్టిన ఆందోళనలో భాగంగా సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్జీ-2 ఏరియాలో అన్ని డిపార్టుమెంట్లలో ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు భూమయ్య, లక్ష్మీనారాయణ, రామన్న, సమ్మయ్య, రవి, రాజేశ్, లక్ష్మణ్, రాజు, నాగరాజు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ న్యాయవాదులుగా ఇద్దరికి చోటు

శంతన్‌కుమార్

సౌజన్య

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 23 : గోదావరిఖనికి చెందిన ఇద్దరు న్యాయవాదులకు ప్రభుత్వ న్యాయవాదులుగా చోటు లభించింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ న్యాయ కార్యదర్శి రెండ్ల తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. గోదావరిఖని బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియన్ న్యాయవాది భాగవతుల శంతన్‌కుమార్‌ను గోదావరిఖని అదనపు జిల్లా న్యాయస్థానం, లేబర్, ఇండస్ట్రీయల్ ట్రిబ్యునల్ కోర్టుకు అదనపు గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమించారు. దీంతో శంతన్‌కుమార్ న్యాయస్థానపరిధిలోని ప్రభుత్వ తరపున కేసులను వాదించనున్నారు. అలాగే మున్సిఫ్ కోర్టు ఏజీపీగా సౌజన్య నియమితులయ్యారు. గోదావరిఖని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు (మున్సిఫ్ కోర్టు) న్యాయస్థానాల అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా సౌజన్య ఆయా మున్సిఫ్ కోర్టు కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వం తరపున వాదించనున్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన

ధర్మారం డిసెంబర్ 23: మండల కేంద్రంలోని సాయి మణికంఠ మోడ్రన్ హైస్కూల్ విద్యార్థులు కే అరుణ్, ఎం రిత్విక, ఎస్ హర్షిని క్రీడాపోటీల్లో ప్రతిభ కనబర్చగా వారిని పాఠశాల కరస్పాండెంట్ జైన సురేశ్ కుమార్, ఎండీ జైన రమాదేవి అభినందించారు. ఈనెల 21న జగిత్యాలలో నిర్వహించిన జిల్లాస్థాయి చీఫ్ మినిస్టర్ కప్ హ్యాండ్‌బాల్ పోటీల్లో విద్యార్థులు పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచారు. విద్యార్థులను పాఠశాల ఆవరణలో అభినందించారు.

పెద్దపల్లి:రైతును శాలువాతో సన్మానిస్తున్న ఎస్‌బీఐ అధికారులు

మంథని : రైతులను సన్మానిస్తున్న సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

రైతులకు ఘన సన్మానం

పెద్దపల్లి, డిసెంబర్23: జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఎస్‌బీఐ (అగ్రికల్చర్) బ్యాంకు పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులను ఘనంగా సన్మానించారు. సోమవారం బ్యాంకు ఆవరణలో రైతులతో కలిసి జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

జూలపల్లి, డిసెంబర్ 23 : పెద్దాపూర్‌లో 'ప్రపంచ రైతు దినోత్సవం' వేడుకలు బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు సంకెండ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులను సన్మానించి, స్వీట్లు పంచిపెట్టారు. లక్ష్మణ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో విన్నూత్న రీతిలో సంక్షేమ పథకాలు అమలు చేసి రైతులను కంటికి రెప్పలా చూసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అరిగోస పెడుతుందని పేర్కొన్నారు. యేడాది పాలన గడిచినా ఆంక్షల పేరుతో ఇచ్చిన హామీలు తీర్చక రైతులను దగా చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కొండపెల్లి కృష్ణమూర్తి, నాయకులు ఉయ్యాల వెంకటేశ్, కల్లెపెల్లి అంజయ్య, గుండు చంద్రమౌళి, తోట వెంకటయ్య, మూడపెల్లి బాలకృష్ణ, పెసరు రాజేశం, బొజ్జ శ్రీనివాస్, అరికోల్ల సంతోశ్, రాజేశం పాల్గొన్నారు.

రామగిరి, డిసెంబర్ 23 : మండలంలోని కల్వచరకు చెందిన మిలీనియం ఫార్మర్ అవార్డు గ్రహీత, ఆదర్శ రైతు వేముల వెంకటేశ్వర్లును కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సన్మానించారు. జాతీయ రైతు దినోత్సవం, కొండా లక్ష్మణ్ విశ్వ విద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని ఉప కులపతి డా.రాజిరెడ్డి, విస్తరణ సంచాలకులు డా.విజయ సన్మానించి అభినందించారు. ఇక్కడ కేవీకే ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

జూలపల్లి : పెద్దాపూర్‌లో రైతును సన్మానిస్తున్న సంకెండ్ల లక్ష్మణ్

రామగిరి, డిసెంబర్ 23 : జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని కల్వచర్ల గ్రామంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ర్యాలీ తీశారు. భారత ఐదవ ప్రధాని స్వర్గీయ చౌదరి చరణ్ సింగ్ 123వ జయంతి పురస్కరించుకొని లక్కారం, మచ్చుపేట, రామగిరి మండలం బేగంపేట గ్రామాల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచులు చంద్రమౌళి, మేడగోని సతీశ్, మాజీ ఎంపీటీసీ కుమారస్వామి పాఠశాల డైరెక్టర్ శ్రీధర్‌బాబు, అనిల్‌కుమార్, రంజిత్ రెడ్డి ఉపాధ్యాయులున్నారు.

మంథని, డిసెంబర్ 23: స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు దినోత్సవాలను నిర్వహించారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ రైతులు పేరవేన లింగయ్య, కుడుదుల వెంకన్న, మూల పురుషోత్తంరెడ్డి, గుండా పాపారావు, నరేడ్ల ఓదెలు, పెంటరీ రవిని శాలువాలతో సన్మానించి, స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు లెక్కల కిషన్‌రెడ్డి, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్ కుమార్, నాయకులు గణేశ్, మంథని శ్రీనివాస్, కాసిపేట బాపు, ఆర్ల నారాయణ, సంఘ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు. అలాగే, వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైతు దినోత్సవాలను రైతులతో కలిసి నిర్వహించారు. ఇక్కడ రైతులు రామన్న, రఘు, కుమార్, గణేశ్ పాల్గొన్నారు.

ధర్మారం,డిసెంబర్23: ధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో ఎర్రగుంటపల్లిలోని పొలాల వద్ద రైతులను సన్మానించి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి అన్నం పెట్టే రైతులే నిజమైన హీరోలు అని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ రీజియన్ సెక్రటరీ పీ మునీందర్ రెడ్డి, సెక్రటరీ అబ్దుల్ ముజాయిద్, ట్రెజరర్ కట్ట రమేశ్, వీపీ-3 నాడెం శ్రీనివాస్ సభ్యులు మల్లేశం, రైతులు జీళ్ల కనకయ్య, మేడవేని చిన్నయ్య, గాజుల చంద్రయ్య, ఒడ్నాల రాజయ్య, రాంరెడ్డి, సతీశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రామగిరి : వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న కొండా లక్ష్మణ్ యూనివర్సిటీ ఉప కులపతి

ధర్మారం: రైతులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

రైతు ఆత్మగౌరవం పెంచాలి

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి
- విద్యార్థుల పాలం బాట

మహిళా రైతులతో కలిసి కేక కట్ చేస్తున్న అల్ఫోర్స్ విద్యార్థినులు

సుల్తానాబాద్, డిసెంబర్ 23 : దేశానికి వెన్నుముకగా నిలుస్తున్న రైతుల ఆత్మగౌరవాన్ని పెంచాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వీ నరేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సోమవారం సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు పొలం బాట పట్టారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు తగిన గిట్టుబాటు లేక రైతులు ఆర్థికంగా ఎదగలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రైతు దినోత్సవం సందర్భంగా పొలం వద్ద విద్యార్థులు కేక్ కట్‌చేసి మహిళా రైతులకు తినిపించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, రైతులు బండ మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి నిర్మాణానికి హద్దులు ఏర్పాటు

ముత్తారం, డిసెంబర్ 23: జాతీయ రహదారి నిర్మాణ పనుల కింద సేకరించిన భూముల్లో రైతులు యాసంగి పంటలు సాగు చేయకుండా రెవెన్యూ అధికారులు సోమవారం మండలంలోని ఓడేడ్‌లో ఎక్సవేటర్‌తో హద్దులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు సీనియర్ అసిస్టెంట్ భవానీప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్, రాజబాబు మాట్లాడుతూ, జాతీయ రహదారికి ఇచ్చిన భూముల్లో ఎటువంటి పంటలు వేయవద్దని తొందరలోనే జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని రైతులకు తెలిపారు.

అస్వస్థతతో వృద్ధ ప్రయాణికుడి మృతి

జ్యోతినగర్(రామగుండం), డిసెంబర్ 23: రామగుండం రైల్వేస్టేషన్‌లో సోమవారం అస్వస్థతకు గురైన వృద్ధ ప్రయాణికుడు రామ్‌ప్రవేశ్ సాహాని(60) మృతి చెందాడు. రామగుండం రైల్వే పోలీసు హెడ్‌కానిస్టేబుల్ జీ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం, బీహార్‌కు చెందిన రామ్‌ప్రవేశ్ సాహాని తన స్వగ్రామం బీహార్‌కు వెళ్లేందుకు సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో దానాపూర్ రైలు ఎక్కాడు. ఈ సమయంలో అస్వస్థతతో రైలుభోగిలోని బాత్‌రూం వద్ద పడిపోవడంతో తోటి ప్రయాణికులు గమనించి రామగుండం రైల్వేస్టేషన్‌లో దింపగా, 108 సిబ్బంది పరీక్షించి వృద్ధుడు మృతి చెందినట్లు నిర్ధారించారు. రైల్వేహెడ్ కానిస్టేబుల్ కేసునమోదు చేసుకోని మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ జనరల్ దవాఖాన మార్చురీకి తరలించారు.

ఆర్థిక సాయం అందజేత

గోదావరిఖని, డిసెంబర్ 23: మానసిక దివ్యాంగుల మనోచైతన్య కేంద్రానికి సోమవారం సింగరేణి ఆర్జీ-1 సేవాసమితి అధ్యక్షురాలు అనిత లలిత్‌కుమార్ రూ.7వేల ఆర్థిక సాయం అందజేసినట్లు మనోచైతన్య నిర్వాహకుడు కృష్ణకుమార్ తెలిపారు. ఇక్కడ లేడీస్ క్లబ్ సభ్యులున్నారు.

కిష్టంపల్లె నూతన జీపీ ఏర్పాటును నిలిపివేయాలి

కమాన్‌పూర్, డిసెంబర్ 23 : కమాన్‌పూర్ జీపీ నుంచి కిష్టంపల్లె, బాపూజీనగర్, పిల్లిపల్లె గ్రామాలను కలుపుతూ కిష్టంపల్లి జీపీగా ఏర్పాటు చేసే ప్రక్రియ కొనసాగుతుందన్న ప్రచారం. ఈ నేపథ్యంలో పలువురు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కిష్టంపల్లి జీపీ ఏర్పాటు ప్రక్రియను నిలిపివేయాలని వినతి పత్రం అందజేశారు. ఇక్కడ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, వివిధ పార్టీల నాయకులు గీత సంపత్ కుమార్, రంగు సత్యనారాయణ, నగునూరి నర్సయ్య, పొన్నం వెంకన్న, బొంపల్లి రాజయ్య, జంగపల్లి అజయ్, కలువల ప్రకాశ్, భీమ్‌రాజ్, ఆరెల్లి రాజ, మురాహిద్, కందుల రవీందర్, తదితరులున్నారు.

ముత్తారంలో పంచాయతీ ఏర్పాటుకు కసరత్తులు

ముత్తారం, డిసెంబర్ 23 : మండలంలో ఇప్పటికే 15 గ్రామ పంచాయతీలుండగా మరో గ్రామ పంచాయతీకి అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మైదంబండలో హామ్లెట్ విలేజ్ సర్వారం, లక్కారంలో హామ్లెట్ విలేజ్ ఖానీపల్లిని కలుపుతూ ఓ గ్రామ పంచాయతీగా ఏర్పాటుకు సంబంధించిన మ్యాప్ తయారీలో మండల అధికారులు నిమగ్నమైనట్లు తెలుస్తున్నది. ఇది జరిగితే మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఏర్పడనున్నాయి.

వందే భారత్ రైలు దాడి ఘటనపై విచారణ

ఓదెల, డిసెంబర్ 23: ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలో వందేభారత్ రైలుపై రాయి విసిరిన ఘటనపై రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. ఆదివారం నాగపూర్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్తుండగా పొత్కపల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తి ఒకరు బండరాయిని రైలు పైకి విసిరినట్లు తెలిసింది. దీంతో రైలు అద్దం పగిలినట్లు తెలిసింది. ఈ ఘటనపై ఆర్‌పీఎఫ్ రైల్వే పోలీసులు పొత్కపల్లి, ఓదెల, కొలనూర్ గ్రామాల్లో సోమవారం తిరుగుతూ విచారణ జరిపారు.

పర్యావరణ విధ్వంసం జరుగుతుంటే సంబురాలా?

కోల్‌సిటీ, డిసెంబర్ 23: సింగరేణి ఓసీపీ-5 ప్రాజెక్టులో బ్లాస్టింగ్‌ల వల్ల గోదావరిఖని ఫైవింక్లయిన్, విఠల్‌నగర్, జవహర్‌నగర్, పరశురాంనగర్, తిలక్‌నగర్‌లలో ఇళ్లు దెబ్బతింటుంటే అధికారులు సంబురాలు చేసుకోవడం తగదని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యం అధిగమించేందుకు ప్రాజెక్టు అధికారులు మోతాదుకు మించి బ్లాస్టింగ్ చేయడం వల్ల సమీపంలోని ఇండ్లు అదులుతుండడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఇండ్ల మధ్యలోకి వచ్చిన ఓసీపీ-5 విస్తరణతో పర్యావరణకు, ఇక్కడి ప్రజలకు ముప్పు వాటిల్లుతున్నదని, ఇంత జరుగుతుంటే అధికారులు సంబురాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

కమాన్‌పూర్, డిసెంబర్ 23 : సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితుడికి కమాన్‌పూర్ ఎస్ఐ కొట్టాప్రసాద్ సోమవారం సెల్‌ఫోన్ అప్పగించారు. కమాన్‌పూర్ జీపీ పరిధిలోని కిష్టంపల్లికి చెందిన వరాల సాత్విక్ తన సెల్‌ఫోన్‌ను కమాన్‌పూర్‌లో ఎక్కడో పోగొట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ వివరాలు నమోదు చేసుకొని ఫోన్ గుర్తించి బాధితుడికి అప్పగించారు.

విద్యార్థులకు అక్షరాభ్యాసం

జ్యోతినగర్, డిసెంబర్ 23: రామగుండం ప్రాజెక్టులోని ఎన్టీపీసీ ఏరియా పీకే రామయ్యకాలనీ, ఇందిరమ్మకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం సీడీపీవో అలేఖ్య ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు, విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలకు అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో అలేఖ్య తెలిపారు. ఇక్కడ సూపర్‌వైజర్ సరస్వతి, అంగన్‌వాటీ టీచర్స్ భూలక్ష్మీ, సరిత, తదితరులు ఉన్నారు.

'మర్రిచెట్టు కింద మనోళ్లు' సినిమా షూటింగ్ ప్రారంభం

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 23: శ్రీ నారసింహా చిత్రాలయ బ్యానర్‌పై నరేశ్ వర్మ ముద్దం దర్శకత్వంలో ప్రమోవ్ దేవా, రణధీర్ కీర్తన స్వర్గం, ముస్కాన్ రాజేందర్ హీరో హీరోయిన్‌గా మర్రిచెట్టుకింద మనోళ్లు సినిమా షూటింగ్‌ను శుక్రవారం నటుడు బాబూమోహన్ నటీనటులపై క్లాప్‌కొట్టి, ఆర్టిస్ట్ నాగమహేశ్ కెమెరా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పృథ్వీ, రాజీవ్ కనకాల, తెలుగు ఫిలిం చాంబర్ అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్, నిర్మాత సీ కల్యాణ్, టీఎంఏ పెసిడెంట్ రశ్మీ ఠాగూర్ తదితరులున్నారు.

'పది' విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

ముత్తారం, డిసెంబర్ 23: మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్‌లో సోమవారం ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కెరీర్ గైడ్ కోట కిషోర్ బాబు విద్యార్థులకు పదో తరగతి తరువాత వివిధ కోర్సులు, విద్యావకాశాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

జ్యోతినగర్(రామగుండం), డిసెంబర్ 23: రామగుండంకు చెందిన సీఎం ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ 9వ వార్షిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల అయోధ్యనగర్‌లో నిర్వహించిన హ్యాండ్ రైటింగ్ పరీక్ష పోటీల్లో గెలుపొందిన విద్యార్థ